GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 31 -7-2025 పబ్లిషింగ్ సెంటర్ :






### మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి

# నిలువెత్తు నిదర్శనం

## కాంపోర్డ్ యార్డ్ ని ప్లాస్టిక్ గోదాములుగా మార్చిన మున్సిపల్ సిబ్బంది

- మొక్కలకు రక్షణ కల్పించే ప్లాస్టిక్ జాలిలు డంపింగ్ యార్డ్ లో ప్రత్యక్షం
- లక్షలతో కొనుగోలు చేసిన రీ సైక్లింగ్ మిషన్లు, పట్టించుకోని అధికారులు
- నిరుపయోగకరంగా ఉన్న తడిచేత్త పొడిచేత్త వేరుచేసే యంత్రాలు



# ఆగని అక్రమ నిర్మాణాలు..

- కొన్ని ప్రాంతాలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవలసిన అధికారులలే దగ్గరుండి రాత్రి సమయంలో నిర్మాణాలు చేయిస్తున్నారు
- వనపర్తి జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రాంతాలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవలసిన అధికారులలే దగ్గరుండి రాత్రి సమయంలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు.
- ఔట్సోర్సింగ్ అధికారి పేరు చెప్తే చాలు.. అధికారులు జంకుతున్నారు..
- ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదుల సంఖ్య లో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి.
- జీప్లస్ టూ కి అనుమతులు తీసుకొని ఎలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డును సైతం ఆక్రమించుకొని సెల్లార్లను తవ్వి జీ ప్లస్4, జీ ప్లస్5 నిర్మాణాలు చేపడుతున్నారు.

# బాబోయ్.. అదిగో పులి

మణికొండ, జూలై 30: అదిగో పులి.. ఇదిగో పులి అంటూనే పదిరోజులు గడిచింది. ఎక్కడ ఎప్పుడు ఏవిధంగా దాడిచేస్తుందోనంటూ స్థానికులు ప్రతి నిత్యం భయంతో బెంబెలెత్తిపోతున్నారు. చిక్కిందంటూ అటవీశాఖ అధికారులు చెబుతుండగా.. అప్పుడే తప్పించుకుందంటూ మరో వార్త ప్రచారంలోకి వస్తుంది. గంటల వ్యవధిలో పది నుంచి పదిహేనూ కిలోమీటర్ల దూరం వరకు జనవాసాలను తప్పించుకొని పులి పరుగులు పెడుతుందా? అంటూ సందేహాలు వ్యక్తమౌతున్నాయి. పదిరోజుల క్రితం మంచిరేవులలోని ట్రెక్‌పార్కు అటవీ ప్రాంతంలో కన్పించిన పులి రెండురోజుల పాటు అక్కడే తిరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. మరుసటిరోజు అవుటర్ సర్వీసురోడ్డు దాటిందని ప్రచారం జరిగింది. అంతలోనే నార్సింగి మీదుగా గోల్కొండ ఆర్టిలరీ సెంటర్ నిర్మానుష్య ప్రాంతంలో కన్పించినట్లు సీసీ కెమెరాల్లో కన్పించడంతో ఆ ప్రాంత ప్రజలు అప్రత్తమైయ్యారు.



# నిలువెత్తు నిదర్శనం..!

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో డంపింగ్ యార్డు (కాంపోర్డ్ యార్డ్) ఓ పెద్ద ప్లాస్టిక్ గోదాములుగా మారాయి. తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి రైతులకు ఎరువులుగా అందించవలసిన యంత్రాలు నిరుపయోగకరంగా పడి ఉన్నాయి.లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన కాంపోర్డ్ యార్డ్ ప్రజలకు అందుబాటులో లేక పోతున్నాయని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రతి రోజు దాదాపు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డుల నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌లో జమ చేసిన చెత్తను సిబ్బంది యంత్రాలలో వేసి తిరిగి రైతులకు పంట పొలాలకు ఎరువులుగా అందచేస్తారు. కాని సంవత్సరాలు గడుస్తున్న యంత్రాలను రిపేర్ చేయించని మున్సిపల్ అధికారులు. గుట్టలుగా పేరుకుపోతున్న చెత్త.అక్కడికి కొందరు బ్రతుకు తెరువు కోసం హైదరాబాద్ నుండి వచ్చి డంపింగ్ యార్డ్ లో జమ చేసిన చెత్తను అందులో వచ్చిన పరికరాలను వేరు చేసి ప్లాస్టిక్ బ్యాగులలో నింపి హైదరాబాద్ లో స్క్రాప్ దుకాణాల్లో అమ్ముకుంటున్నారు.కాంపోర్డ్ యార్డ్ లో పాఠశాలలకు వెళ్లవలసిన మైనర్ బాలికలతో పని చేయిస్తున్న తల్లిదండ్రులు.అక్కడ చెత్తను సేకరించడానికి వచ్చినవారి దగ్గర జే సి బి కార్చుల కోసమని డబ్బులు వసూల్ చేస్తున్న ఇంచార్జ్. తిరిగి జేసీబీ వర్క్ చేసిన బిల్లు అని మున్సిపాలిటీ అకౌంట్లో వేస్తారు ఇలా ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారు.డంపింగ్ యార్డ్ లో కేవలం తుక్కుగూడ మున్సిపల్ పరిధిలో చెత్త కాకుండా ఇతర ప్రాంతాల నుండి ఆటోలు చెత్తను తీసుకొచ్చి ఇక్కడ వేస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఇకనైన మున్సిపల్ కమిషనర్,అధికారులు సిబ్బందిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# శంషాబాద్‌లో విమానాశ్రయంలో భారీగా గంజాయి పట్టివేత

శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు పెద్ద ఎత్తున గంజాయిని పట్టుకున్నారు. రూ.40కోట్ల విలువ చేసే హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన మహిళా ప్రయాణికురాలి నుంచి ఈ గంజాయిని పట్టుకున్నారు. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు సదరు మహిళను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. హైడ్రోఫోనిక్ గంజాయిని బ్యాంకాక్‌లో కొన్నట్లు మహిళ అధికారులు తెలిపినట్లు సమాచారం. విమానంలో తరలిస్తే ఎవరికీ అనుమానం రాదని భావించినట్లు సదరు మహిళ అధికారులకు చెప్పినట్లు తెలిసింది. థాయ్‌లాండ్, భారత్ మధ్య డ్రగ్స్ సిండికేట్‌పై నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో అధికారులు ఆరా తీస్తున్నారు. భారత్‌లో హైడ్రోఫోనిక్ గంజాయికి డిమాండ్ ఉండడంతో ఇక్కడకు తీసుకువచ్చినట్లు తెలిపింది.



# పివిఆర్ డెవలపర్స్ యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి


- చనిపోయిన కార్మికుడి కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్


**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి పట్టణ కేంద్రంలో పివిఆర్ డెవలపర్స్ నిర్మిస్తున్న ఐదంతస్తుల అపార్ట్మెంట్స్ వద్ద మంగళవారం ప్రమాదవశత్తు ఒక కార్మికుడు కింద పడి చనిపోవడం జరిగింది.బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆ ప్రదేశాన్ని పరిశీలించి అక్కడ పనిచేస్తున్న కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ పివిఆర్ డెవలపర్స్ వారు నిర్మిస్తున్న ఐదు అంతస్తుల అపార్ట్మెంట్స్ వద్ద సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న నేనావాత్ సంతోష్ నిన్న ఉదయం 5 అంతస్థుల పైనుంచి కింద పడి చనిపోయాడు. కార్మికుడు కింద పడి చనిపోవడానికి ప్రధాన కారణం పివిఆర్ డెవలపర్స్ యాజమాన్యం ఎలాంటి సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేయకపోవడం కాబట్టి కార్మిక శాఖ అధికారులు వెంటనే పివిఆర్ డెవలపర్స్ యాజమాన్యంపై కార్మిక చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికుని కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి. కార్మికులకు సేఫ్టీ పరికరాలు అయినా హెల్మెట్, సేఫ్టీ బెల్ట్, షూస్ అలాంటివి ఏవి కూడా అక్కడ కార్మికులకు లేవని సిఐటియు నాయకులతో కార్మికులు గోడు వెళ్ళబోసుకున్నారు.




అక్కడ మొత్తం ఎక్కువ శాతం వలస కార్మికులు పనిచేస్తున్నారని 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం ప్రకారం వలస కార్మికులకు రక్షణ కల్పించాలని, రక్షణ కల్పించే విధంగా భవిష్యత్తులో అక్కడ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పివిఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీ పై కార్మిక శాఖ, ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అంజయ్య, శ్రీనివాస్, నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఆగని అక్రమ నిర్మాణాలు..





**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి పట్టణ శివారులో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను అరికట్టడంలో పైఅధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అక్రమ నిర్మాణాదారులపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు తమకేమి పట్టిందిలే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు.పట్టణము వేగంగా అభివృద్ధి జరుగుతున్న క్రమంలో వనపర్తి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల పడగ విప్పి కాటేస్తుంది. ప్రధానంగా కొత్తకోట రోడ్ లోని ట్రెండ్స్ బట్టల షాపు పక్కన ఉన్న ప్లాట్ లో సెల్లార్ నిర్మాణం కోసం పర్మిషన్ లేదు ఈ నిర్మాణాలు రాత్రి సమయంలో కొనసాగిస్తున్నారు. నిర్మాణాల పట్ల అధికారులు పట్టించుకోకపోవడం పట్ల అధికారులపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వనపర్తిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొంగి చూసే నాధుడే కరువయ్యాడు. అధికారులు, ప్రజా ప్రతినిధుల మౌనం కాస్త అక్రమ నిర్మాణదారులకు వరంలా మారింది. దీంతో తాము ఇష్టం వచ్చినట్లుగా అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. మున్సిపాలిటీలోని అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. పదుల కొద్ది భవనాలకు ఎలాంటి అనుమతులు ఉండకపోవడంతో పాటు భవనాలకు తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా అంతకు మించి భవనాలను నిర్మిస్తున్నారు. ఇంత జరుగుతుందని తెలిసినా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. వనపర్తి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేయకుండా ఏం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులకు అన్ని తెలిసే మౌనంగా ఉంటున్నారని మరికొందరు ఆరోపిస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారుల మౌనం అక్రమ నిర్మాణదారులకు వరంలా మారిందని అంటున్నారు. వనపర్తి మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారంటే అందులో మతులబు ఏంటా ప్రజలు పలు సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఆదాయానికి దీని ద్వారా భారీగా గండి కొడుతున్నా అధికారులు నిర్మాణదారులతో చేతులు కలిపి ఇలా చేస్తున్నారని ఆరోపించారు. నిర్మాణదారులు ఇచ్చే ముడుపులకు ఆశపడే అధికారులు మౌనం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

**ముడుపుల కోసమేనా మౌనం..?**

వనపర్తి మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు మౌనం వహించేది కేవలం ముడుపుల కోసమేనా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత భారీ మొత్తంలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారంటే ఎంత పెద్ద మొత్తంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చని స్థానికులు అంటున్నారు. ముడుపుల కోసం పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాయకుండా అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# తాత్కాలికంగా రోడ్డు మరమ్మత్తులు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు





**వర్షాకాలం నేపథ్యంలో రామడుగులో వేగంగా స్పందన**

**రామడుగు, జూలై 30(క్రైమ్ మిర్రర్):** రామడుగు మండల కేంద్రంలో వాగు బ్రిడ్జి సమీపంలో రోడ్డు మధ్యలో ఏర్పడిన పెద్ద గుంత ప్రజలకు ప్రమాదకరంగా మారింది. వర్షాకాలం నేపథ్యంలో వరద నీరు పెద్ద ఎత్తున ఈ రోడ్డుపై పారుతుండటంతో, ప్రమాదాలను నివారించేందుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు, స్థానికుల విజ్ఞప్తితో స్పందించిన నాయకులు వర్షాల మధ్యలోనే చర్యలు ప్రారంభించారు. గుంతలలో మొరం పోసి లెవెలింగ్ చేయడం ద్వారా ప్రయాణికుల కోసం తాత్కాలికంగా రక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్, రామడుగు ఎస్ఐ రాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, రామడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ నాయకులు జెట్టిపల్లి వీరయ్య, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, పోలీస్ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మా భూమి మాకు ఇప్పించాలని ఎమ్మార్వోకు వినతిపత్రం పొన్నగుట్ట తండావాసులు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** వ్యవసాయం చేసుకోడానికి ప్రభుత్వం ఇచ్చిన భూమిని కబ్జా చేసి, మమ్మల్ని భయపెడుతున్నారని శంకర్ పల్లి తహసీల్దార్ కి పొన్నగుట్ట తాండ వాసులు బుధవారం వినతి పత్రం అందించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్పల్లి మండలం పొన్నగుట్ట తాండకి చెందిన వాల్య అనే వ్యక్తికి కిషన్, శంకర్, రామ్ సింగ్, ఆమ్రియా అనే నలుగురు కుమారులు ఉన్నారు. వాల్య కి మోకిల గ్రామంలోని 96/130 లో.. పట్టా no 560,561,562,563 లలో 4.01ఎకరాల అసైన్డ్ భూమిని ప్రభుత్వం 30-09-1967 లో కేటాయించింది. అప్పటి నుంచి వాళ్ళ కుటుంబం ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ, జీవనం సాగిస్తున్నారు. అయితే కొన్నేళ్ల క్రితం వాల్య మృతి చెందగా, అప్పటినుంచి ఆ భూమిని వారి నలుగురు కుమారులు చేసుకుంటున్నారు. కొన్ని నెలల క్రితం నుంచి మోకిల తాండకు చెందిన వర్త్య నార్య తండ్రి లక్ష్మణ్( అమ్రియా )అనే వ్యక్తి నలుగురు కుమారులను బెదిరింపులకు గురి చేస్తూ, వారి పొలాన్ని ఆక్రమించి, పొలం వద్దకు వస్తే చంపుతానని బెదిరిస్తున్నాడు. దీనిపై మీరు ఎవరికీ చెప్పినా భయపడేది లేదంటూ, ఈ భూమి తనదే అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ప్రభుత్వం ఇచ్చిన ఈ భూమిని నమ్ముకుని ఏళ్లుగా తాము వ్యవసాయం చేసుకుంటున్నామని,ఈ భూమి తప్ప మాకు మరో గత్యంతరం లేదని, అధికారులు దయ ఉంచి తమ భూమి తమకు ఇప్పించాలని వేడుకుంటున్నారు.



# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** కష్టాలలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి అన్నారు. మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు మద్దెల ప్రవీణ్ తల్లి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) కుమారుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య చొరవతో దశదిన కర్మలకు ఖర్చుల నిమిత్తం రూ, 30,000 వేల రూపాయలను ఆర్థిక సాయంగా నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న, మాజీ ఎంపీటీసీ కొమరం సారయ్య,మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్,కబ్బాక లక్ష్మన్, మూగల చంటి,కిరణ్, మురళి, మనోజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఇరిగేషన్ నాన్ గెజిటెడ్ ఎంప్లాయీస్ ఫోరం ఎన్నిక

**అధ్యక్షులుగా డి.రాజకుమార్ కార్యదర్శిగా భరత్ రెడ్డి**

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా టిఎన్జీవో కార్యాలయం లో తెలంగాణ ఇరిగేషన్ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినది. ఈ ఎన్నికల అధికారిగా టిఎన్జిఓస్ ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ వ్యవహరించారు.ఈ ఫోరం అధ్యక్షులుగా డి.రాజకుమార్ కార్యదర్శిగా భరత్ రెడ్డి కోశాధికారి గా లెనిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇరిగేషన్ శాఖకి సంబంధించి దీర్ఘకాలిక సమస్యలు 317 సరిగా అమలు కాకపోవడం స్థానికం గా పదోన్నతులలో అన్యాయం జరగడం వంటి సమస్యలు ఈ ఎన్నిక సందర్భంగా సభ్యులు ప్రస్తావించారు.నూతనం గా ఎన్నుకున్న కార్యవర్గాన్ని ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు మరియు కొణిదెన శ్రీనివాస్ లు అభినందించారు.ఈ నాటి ఎన్నిక లో కార్యవర్గ సభ్యులుగా నాగేశ్వర రావు భీముడు రవితేజ గోవిందు హరిప్రసాద్ శ్రీనివాసులు కృష్ణ కుమారి బీబ్సాహెబ్ రాము శ్రీనివాస్ రావు రామకృష్ణ వాసు అబ్దుల్ యాకూబ్ మదార్ లు ఎన్నికయ్యారు.

# మీర్పేట్ లో మహిళల భద్రత, రక్షణపై అవగాహన కార్యక్రమం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** సమాజంలో ఎదురవుతున్న సమస్యలు, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ఎదురవుతున్న సమస్యలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై మీర్పేట్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి మీర్పేట్ లోని కళాశాల, పాఠశాలలోని విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్మెంట్ ఉమెన్ కౌన్సిలింగ్ సెంటర్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సామాజిక మాధ్యమాలు, మాదకద్రవ్యాలు, బెట్టింగ్స్, కుటుంబ కలహాలు, బాల్య వివాహాల ద్వారా ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదురుకోవాలనే దానిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, పాఠశాల హెడ్మాస్టర్ కాంతారావు, తెలంగాణ టీచర్స్ ప్రెసిడెంట్ గోపాల్ నాయక్, మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఏఎస్ఐ సుజాత, కౌన్సెలింగ్ కేంద్ర సిబ్బంది సరిత రెడ్డి, నవ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటు

**ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ సెల్ ఏర్పాటు చేయవలసిందిగా పీజేటీఏయూ ఉద్యోగులు, విద్యార్థుల ప్రతినిధులు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యకు కొన్ని రోజుల క్రితం వినతిపత్రం అందించారు. బుధవారం సమావేశమైన పీజేటీఏయూ పాలకమండలి ఈ అంశాన్ని అన్ని కోణాల నుంచి చర్చించింది. విశ్వవిద్యాలయాల్లో బీసీ సెల్ ఏర్పాటు గురించి 2018లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషనర్(యూజీసీ) ఇచ్చిన మార్గదర్శకాల గుర్తించి అలాగే 2008లో అశోక్‌కుమార్ ఠాకూర్, యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల్ని పాలకమండలి చర్చించింది. అదే విధంగా రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, ఇతర విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికే గత కొన్ని ఏళ్ల క్రితం బీసీ సెల్‌లని ఏర్పాటు చేసిన విషయాన్ని బీసీ ఉద్యోగులు, విద్యార్థులు విశ్వవిద్యాలయం దృష్టికి తీసుకోచ్చిన అంశాన్ని పాలకమండలి విపులంగా పరిశీలించింది. వాటన్నింటిని క్షుణ్ణంగా పరిశలించిన మీదట పిజేటిఏయూలో బీసీసెల్ ఏర్పాటు చేసే అంశాన్ని పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎస్సీ, ఎస్టీ సెల్‌ల మాదిరిగానే బీసీ సెల్ ఏర్పాటు చేయాలని పాలకమండలి నిర్ణయించింది. పిజేటిఏయూ బోధన సిబ్బందిలో సుమారు 40 శాతం బీసీ సామాజిక వర్గాలకి చెందిన వారు ఉన్నారని అదే విధంగా బోధనేత సిబ్బందిలో సుమారు 50 శాతం సిబ్బంది బీసీ సామాజిక వర్గాలకి చెందిన వారు ఉన్నారని ఉపకులపతి అల్దాస్ జానయ్య పాలకమండలికి వివరించారు. అలాగే పీజేటీఏయూ విద్యార్థుల్లోనూ సుమారు సగానికి పైగా విద్యార్థులు బీసీ సామాజిక వర్గాలవారే ఉన్నారని జానయ్య పాలకమండలి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో పిజేటిఏయూలో బీసీ సెల్ ఏర్పాటు చేయడం సబబేనని పాలకమండలి అభిప్రాయపడింది. బీసీ సామాజానికి చెందిన ఉద్యోగులు, విద్యార్థుల సంక్షేమానికి తీసుకోవల్సిన చర్యల గురించి ఈ సెల్ సూచిస్తుందని ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య వివరించారు.

# పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమీషనర్‌ను కోరిన రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను అవసరం ఉన్న చోట ఎస్టిమేట్ నిధులు మంజూరైయ్యేలా చూడాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి కోరారు. దాదాపు 250.05 లక్షల రూపాయల విలువగల సీసీ రోడ్డు పనులను, డివిజన్ పరిధిలోని పెండింగ్‌లో ఉన్న రోడ్డుల గురించి త్వరగా మంజూరు అయ్యే విధంగా చూడాలని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమీషనర్ వెంకన్నను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ప్వరజలు సరైన రోడ్డు వ్యవస్థ లేనందున బాధపడుతున్నారని పర్యటనలో భాగంగా వీక్షించిన పలు పనులను డివిజన్ పరిధిలోని పనుల ఎస్టిమేషన్ చేసి ప్రొఫైల్ పనులను




త్వరగా ప్రారంభించే విధంగా చూడాలని విన్నవించారు. దీనికి సానుకూలంగా స్పందించిన కమీషనర్ త్వరగా పనులు మంజూరయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారన్నారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను డివిజన్ పరిధిలో చేపడుతున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బాబుల్‌రెడ్డినగర్ అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా ఎలాంటి నాణ్యల లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణిత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని ప్రజా సమస్యల





శాశ్వత పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను గ్రేటర్ హైదరాబాద్‌లోని అన్ని రంగాలలో ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడానికి అహర్నివలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే బస్తీవాసులు తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండుయాదవ్, రావుల భాస్కర్, నోముల పవన్‌యాదవ్, వెంకటరమణ గుప్తా, రమేష్ రెడ్డి, సంతోష్ గౌడ్, శంకర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, బబ్లూ, శశిధర్‌రెడ్డి, ఏన్ను శ్రీనివాస్‌రెడ్డి, చెన్నారెడ్డి, నవారు మురళీధర్‌రెడ్డి, మజర్‌భాయ్, అనిల్‌ముదిరాజ్, నిశాంత్, రాజిరెడ్డి, శశిధర్‌రెడ్డి, శంకర్, నర్సింహ్మా, జీహెచ్ఎంసీ ఏఈ నర్సింహ్మామూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, జలమండలి వాటర్ వర్క్ రఘునాయక్, సూపర్ వైజర్ లోక్‌నాథ్, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా భావించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్‌లోని తిరుమల హిల్స్ కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకట్‌రెడ్డి, వార్డు ఆఫీసర్ గణేష్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# రచ్చ ఫౌండేషన్, డా. చిలుకు స్వామి ఆధ్వర్యంలో విద్యార్థుల కు దుస్తులు: బూట్లు పంపిణీ


**ఆలేరు,జూలై 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారజీ పేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రచ్చ ఫౌండేషన్ చైర్మన్, మాజీ ఎంపిటిసి రచ్చ రామనర్సయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత క్రీడ దుస్తులు, డా. చిలుకు స్వామి ఆధ్వర్యంలో బూట్లు ఎ ఎన్ ఎం అనుజఆధ్వర్యంలో గుర్తింపు కార్డులను జిల్లా విద్యాధికారి సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డిఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ కష్టపడి ఇష్టంగా చదివితేనే మంచి ప్రయోజకులవుతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛందంగా వారి సొంత నిధులచే విద్యార్థులకు క్రీడా దుస్తులు, బూట్లు, గుర్తింపు కార్డులు అందచేసిన దాతలకు డి ఈ ఓ అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని క్రమశిక్షణతో మెలుగుతూ విద్యను అభ్యసించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్ డాక్టర్ చిలుకు స్వామి, ఏ ఎన్ ఎం వనజ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కత్తి నాగరాజు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ చిలుక కిష్టయ్య, మాజి వైస్ ఎంపీపీ బెంజరం రవి పాల్గొన్నారు.





# గ్లోబల్ ఎన్.ఆర్.ఐలు జగనన్న నాయకత్వానికి అండగా..

- ప్రవాసాంధ్రుల మద్దతుతో బలోపేతం అవుతున్న వైఎస్ఆర్సిపి..



**అనంతపురం, జూలై 30(క్రైమ్ మిర్రర్):** తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి ప్రవాస భారతీయుల నేతలు, ఎన్నారై కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి సమన్వయంతో కలిశారు. ప్రవాసాంధ్రుల మద్దతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గ్లోబల్ స్థాయిలో బలాన్ని ఇస్తోందని, పార్టీ పునర్నిర్మాణంలో ప్రవాసాంధ్రుల పాత్ర చాలా కీలకమని జగనన్న పేర్కొన్నారు. ప్రవాస నాయకులు తమ అభిప్రాయాలను జగన్మోహన్ రెడ్డికి వెల్లడించారు. ప్రజా పాలనను మళ్లీ రాష్ట్రానికి తీసుకురావాలన్న సంకల్పంతో ఈ నేతలు తమ అభిప్రాయాలు, ఆలోచనలు వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి, పాల్గొన్న ప్రవాస నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సుబ్బారామిరెడ్డి - డల్లాస్, యు.ఎస్.ఏ, మధు శ్రీధర్ - యునైటెడ్ కింగ్డమ్, చాళుక్య రెడ్డి -యునైటెడ్ కింగ్డమ్, హుస్సేన్ -యునైటెడ్ కింగ్డమ్, గుణశేఖర్- కెనడా, అభిలాష్-కెనడా, రమేష్ పనాటి-న్యూజిలాండ్, ప్రసన్నకుమార్ రెడ్డి-ఆస్ట్రేలియా, ఇలియాస్-గల్ఫ్ కన్వీనర్, సయ్యద్ అక్రం-దుబాయ్, గుడురు కోటేశ్వర రెడ్డి -దుబాయ్, షేక్ అబ్దుల్లా-దుబాయ్, అరుణ్ చక్రవర్తి-దుబాయ్, చిన్న నాగముని గుండ్లూరు-దుబాయ్, షా హుస్సేన్ -కువైట్ పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు

**కుత్బుల్లాపూర్, జూలై 30 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, రాష్ట్ర యాదవ కులం పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ నూతన రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, వారి శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి "కలెక్టర్" పైన చేసిన వ్యాఖ్యలు సరి కాదు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి
- విలేకరుల సమావేశంలో విరుచుకుపడ్డ కాంగ్రెస్ శ్రేణులు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జులై 30:** కేసీఆర్ నేర్పిన పాటాన్నే ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వల్లే వేస్తుందని చిలప్ చెడ్ మండల కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సునీతా లక్ష్మారెడ్డి చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ గా బుధవారం మెదక్ జిల్లా చిలప్ చెడ్ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజల కొరకు అనునిత్యం పనిచేసే కలెక్టర్ రాహుల్ రాజ్ ని పట్టుకొని ఆయన పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం సరి కాదన్నారు. అప్పటి కలెక్టర్ వెంకట్ రామి రెడ్డి లాగ కేసీఆర్ కాళ్ళు మొక్కడం లాంటి పనులు రాహుల్ రాజ్ చెయ్యడం లేదని ఆయన పై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు సరి కావన్నారు. కలెక్టర్ మొత్తం జిల్లాకి కింగ్ అని ఎమ్మెల్యే కేవలం నియోజకవర్గానికే పరిమితమని హెద్దేవా చేశారు. కేసీఆర్ ప్రభుత్వం లో గొర్రు, బర్లు అంటూ అంతా దోచుకతిన్నారని విమర్శించారు. చండూర్ లో 212 గొర్ల యూనిట్లు వచ్చాయని ఒక్కో యూనిట్ కి రూ.30 వేల చొప్పున వసూళ్ళు చేసి యూనిట్ కి లక్ష రూపాయలు మింగేశారని అన్నారు. 212 యూనిట్లకు గాను అందరు తినగా 6 యూనిట్లు మాత్రమే మిగిలాయని హేళన చేశారు. ఎమ్మెల్యే అవగాహనరాహిత్యంతో మాట్లాడుతున్నారని రైతు రుణమాఫీ 30 నుండి 40 శాతం మాత్రమే అయిందని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం లో ఒక్క రైతుకు కూడ రుణమాఫీ సరిగా కాలేదని అప్పుడు రైతుల కంటె బ్యాంకులు బాగుపడ్డాయని హెద్దేవా చేశారు. ఒక్క సోమక్క పేట సొసైటీలోనే 80 శాతం రుణ మాఫీ అయ్యిందని అన్నారు.ఒక్క సారి చిట్కుల్ బ్యాంకు, సోమక్క పేట సొసైటి సందర్శిస్తె తెలుస్తుందని అన్నారు. 1003 లో 758 మందికి రుణమాఫీ అయ్యిందని, 22 మందికి టెక్నికల్ సమస్య వల్ల రుణమాఫీ పెండింగులో ఉందని చెప్పారు. దాదాపు 245 మందికి 2 లక్షల పైన రుణం ఉండటం వల్ల లోను



మంజూరు కాలేదన్నారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి నిరాధారమైన ఆరోపణలు చెయ్యడం సరి కాదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం లో ఒక్కరికి కూడ రేషన్ కార్డు ఇవ్వలేదని ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేదని అన్నారు. మరి 5 సంవత్సరాలు కార్పోరేషన్ చైర్పర్సన్ గా పని చేసి ఏమి చేశావని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని కానీ కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు కేవలం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకె కేసీఆర్ చెప్పులు మోసినోళ్ళకే పథకాలు ఇచ్చారని విమర్శించారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చెప్పుడు మాటలు విని అప్పట్లో ఆమెకు వ్యతిరేకంగా మాట్లాడిన వారికే సపోర్ట్ చేస్తూ ఆమెను నమ్మిన వారి పైన కుటిల నీతి చూపిస్తుందని విమర్శించారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వెస్ట్ రాజకీయాలు చేస్తుందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పండరి, వైస్ ఎంపీపీ విశ్వంబర స్వామి, మాజీ సర్పంచ్ పశురాం రెడ్డి, పి ఎస్ సి ఎస్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు భూమయ్య, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నర్సింలు, కిష్టారెడ్డి, రెడ్యానాయక్, పెద్ది రెడ్డి, ఆంద్రయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు అమలు




**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ప్రజా పాలనలోఅర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం హుజూర్నగర్లో, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అర్హులైన వారికి నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం పేదలకు రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు అలాగే విద్యార్థులకు మిస్చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది అని శాసనసభ్యులు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజ



నందలాల్ పవర్ మాట్లాడుతూ నూతనకల్ మండలంలో 1959 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ,రేషన్ కార్డులు అందు నూతన సభ్యుల నమోదు 6398 చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియను కలెక్టర్ అన్నారు. అర్హులైన నిరుపేద ఇల్లు లేని వారికి మండలంలో 280 ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. మంజూరైన లబ్ధిదారుల త్వరగా ఇండ్లును కట్టుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. మండలంలో రేట్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మేలు జరిగేలా చూడాలన్నారు. ఈ కమిటీ ద్వారా తక్కువ ఖర్చుతో ఇండ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దశలవారీగా 5 లక్షల రూపాయలు ఇందిరమ్మ లబ్ధిదారి ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు మండల స్పెషల్ ఆఫీసర్ యాదగిరి, మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ సిహెచ్ వెంకమ్మ పిఎసిఎస్ నాగం జయసుధ, తాసిల్దార్ పి శ్రీనివాస్ ఎంపీడీవో పి సునీత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యువతలో చైతన్యం కోసం సైకిల్ యాత్ర

**పోస్టర్లను ఆవిష్కరించిన వన్,టూ టౌన్ ఇన్స్పెక్టర్లు మోతీరామ్, సోమ నర్సయ్య**




**మిర్యాలగూడ,జూలై 30(క్రైమ్ మిర్రర్):** యువత చెడు అలవాట్లకు బానిసలవకుండా చైతన్యవంతంగా ఎదగాలన్న సంకల్పంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.రవినాయక్ పిలుపునిచ్చారు. ఈ యాత్ర పోస్టర్లను బుధవారం సాయంత్రం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్. మోతిరామ్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి. సోమ నర్సయ్య విడుదల చేశారు.ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ..నేటి యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బానిసలవుతూ, జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సెల్‌ఫోన్ యాప్స్‌లో బెట్టింగ్‌లకు అలవాటు పడి ఆర్థికంగా పతనమవుతున్నారు. చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్న ఉదంతాలు గమనించవచ్చు. ఈ దుస్థితికి వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకే ఈ సైకిల్ యాత్ర చేపట్టాం అన్నారు.ఈనెల 31న సైకిల్ యాత్ర మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి అదే రాత్రి మిర్యాలగూడలో బస చేస్తుందని, ఆగస్టు 2న మిర్యాలగూడలో ముగింపు సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సభలో పెద్దఎత్తున యువత పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఇన్స్పెక్టర్ మోతిరామ్ మాట్లాడుతూ..చెడు అలవాట్ల నుంచి యువతను దూరంగా ఉంచేందుకు డివైఎఫ్ఐ చేస్తున్న ఈ ప్రయత్నం ప్రశంసనీయం. చదువుల్లో, క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని యువత ప్రయత్నించాలి అన్నారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఆశీర్వాదం, నాగేంద్రప్రసాద్, బాబునాయక్, మచ్చ శ్రీనివాస్,పల్లా భిక్షం, వధుద్, నాగరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంపై గురి పెడితే ఉన్నత స్థాయికి ఎదుగుతారు..

**జీనియస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు: గద్దపాటి రామకృష్ణ**




**చౌటుప్పల్, జులై 30, (క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు లక్ష్యంపై గురి పెడితే ఉన్నత స్థాయిని సాధించగలరని జీనియస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సౌజన్యంతో చౌటుప్పల్ పురపాలిక తంగడపల్లి, మండల పరిధిలోని దేవలమ్మ నాగారం లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఇంద్రజాల ప్రదర్శనను వ్యక్తిత్వ వికాస శిక్షణ మిళితం చేసి నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కులము, మతం, పేదరికం ప్రతిభకు అడ్డు కాదని, ఎంతోమంది క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని వివరించారు. మనిషి మెదడు కోటి కంప్యూటర్లతో సమానమని, ఎంతో శక్తివంతమైన మెదడును సరైన విధంగా ఉపయోగించుకుంటే అద్భుతాలు సాధించవచ్చునని తెలిపారు. ఎవరికైనా రోజుకు 24 గంటల సమయమే ఉంటుందని, దాన్ని సక్రమంగా ప్రణాళిక ప్రకారం వినియోగించుకోవాలని సూచించారు. సెల్ ఫోను వినియోగం సమయాన్ని తినేస్తుందని, దానికి బానిసైతే జీవితం నరకంగా మారుతుందని హెచ్చరించారు. సిగరెట్టు, గుట్కా, మద్యం అలవాటు ఎన్నో జీవితాలను నాశనం చేస్తుందని ఉదాహరించారు. విద్యార్థి జీవితం ఎంతో విలువైందనీ చెప్పారు. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేదరికం నుంచి ప్రపంచం గౌరవించే స్థాయికి ఎదిగారని, ఆయన చెప్పినట్టుగా విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలని వాటిని సాధించేవరకు విశ్రమించకూడదని తెలిపారు. ప్రపంచంలో ఒక మనిషిని పోలిన మనిషి మరొకరు ఉండరని నీకు నువ్వే ప్రత్యేకమని, ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు జన్మభూమికి, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, ప్రధానోపాధ్యాయురాలు ధీరావత్ భార్గవి, లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చైర్మన్ తీరందాసు జగన్నాథ్, కార్యదర్శి ఎండి అతహర్ పాష, కోశాధికారి చిలువేరు మంగయ్య, లయన్స్ కటకం ప్రశాంత్, సంపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా పవిత్రమైనది




**పెబ్బేరు జూలై 30 క్రైమ్ మిర్రర్:** పెబ్బేరు మండల కేంద్రంలో యాపర్ల గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్. ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి బుధవారం ఉద్యోగ విరమణ చేసిన పలుస శంకర్ గౌడ్ సేవలు చిరస్మరణీయం అని వనపర్తి జిల్లా .బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా పవిత్రమైనదని చక్కటి సమాజాన్ని ఏర్పరచటంలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని ఆయన వివరించారు. 36సంవత్సరాల తన ఉపాధ్యాయ జీవితంలో విద్యార్థుల అభ్యున్నతికి పాఠశాలల అభివృద్ధికి శంకర్ గౌడ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. పెబ్బేరు మండల విద్యాశాఖాధికారి జయంరాములు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడికి శంకర్ గౌడ్ ఒక మార్గదర్శి అని అన్నారు.ఆయన ఉపాధ్యాయుల సమస్యలపై పాఠశాలల వసతులకోసం మంచి పోరాటం సాగించిన గొప్ప వ్యక్తి ఆయన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మాజీ ఎంపీపి గుంత మౌనిక,పెబ్బేరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కరె స్వామి, స్థానిక మాజీ సర్పంచులు నరేందర్ రెడ్డి,ఆనంద్ వీపనగండ్ల ఏంఇఓ నరసింహ, ప్రధానోపాధ్యాయులు నర సింహరావు, ఎవి రావు, సరస్వతీ, వేంకటరమణ,రమేష్ బాబు, విజయవర్ధిని, బసన్న, ఉపాధ్యాయ సంఘ నాయకులు బుద్ధారెడ్డి, సూర చంద్ర శేఖర్, కళాకారులు ఉమా మహేష్, సర్వారెడ్డి ,వెంకటేష్ ఉపాధ్యాయులు వెంకటేష్ మొయినుద్దీన్, ఈశ్వర్ రెడ్డి శ్రీధర్ బాలమ్మ ఇందిర స్వరాజ్యం బాబు రెడ్డి. కాంగ్రెస్ నాయకులు. సురేందర్ గౌడ్. వెంకటేష్ సాగర్ పాల్గొన్నారు.

# నిరుపేద లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ

**కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కారుపాకుల వెంకట రాములు**



**పెబ్బేరు. జూలై 30 క్రైమ్ మిర్రర్:** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేద లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని.కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కారుపాకుల వెంకట రాములు అన్నారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 వ తేదీన శుక్రవారం రోజు ఉదయం 10 గంటలకు సహారా ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే. తూడి మేగారెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందినీ ఆయన తెలిపారు . కొత్తగా వచ్చిన . రేషన్ కార్డు లబ్ధిదారుడు తప్పనిసరిగా తీసుకపోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్నికి కాంగ్రెస్ గ్రామాల అధ్యక్షులు నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు

# పదవీ విరమణ మీకు మాత్రమే మీ అనుభవాలకు కాదు -జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లా పోలీసు శాఖలో దాదాపు 38 సంవత్సరాల పాటు పనిచేస్తూ, పదవి విరమణ పొందిన ఏఎస్ఐలు దేవసాయం, ప్రభాకర్ రెడ్డి లను, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి శరత్ చంద్ర పవార్ ఘనంగా సత్కరించి, వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయమన్నారు. మీ యొక్క సేవలు, అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయని, పదవి విరమణ మీకు మాత్రమే మీ అనుభవాలకు కాదన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని కోరుకున్నారు. పదవి విరమణ పొందిన అనంతరం కూడా మీరు పోలీసు కుటుంబ సభ్యులేనని, ఏలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. అనంతరం వారికి అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.





## నిరుపేదలకు, అభాగ్యులకు అన్నదానం ఓ వరం. సేవా ఫౌండేషన్

**సంగారెడ్డి శివ, తల్లి కీర్తిశేషులు బండే మంజుల**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** అన్నదానం ప్రతి ఒక్కరికి జీవనాధారం అయితే, నిరుపేదలకు, ఆబగ్యులకు వరం అని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ తెలిపారు. బుధవారం నాడు శంకర్పల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ మెంబర్ సంగారెడ్డి శివ తల్లి కీర్తిశేషులు బండే మంజుల పేరిట శంకర్పల్లిలోని బస్ స్టేషన్ రైల్వే స్టేషన్ ప్రభుత్వ ఆసుపత్రి వలస వచ్చిన కూలీలందరికీ వంద మందికి మంచి రుచికరమైన భోజనం పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలు ఎక్కడున్నా కూడా వారిని గుర్తించి తమకు తోచిన విధంగా అన్నదానాలు చేస్తే వారిని ఆదుకున్నట్టు అవుతుందని తద్వారా మానవత్వం వ్యాపిస్తుందని ఆయన తెలిపారు. మనం రోజు చేసే ఖర్చులలో ఇలాంటి నిరుపేదలకు అభాగ్యులకు సహాయపడాలని కోరారు ఈ కార్యక్రమంలో వేనేంద్ర చారి ,కార్తీక్ ఖానాపూర్ శివ అశ్విని వంశీ విష్ణు వైభవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**వైద్య అధికారి. డాక్టర్ ప్రవళిక**



**పెబ్బేరు జూలై 30 క్రైమ్ మిర్రర్:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో బీసీ హాస్టల్ విద్యార్థుల కు బుధవారం . డాక్టర్ ప్రవళిక వైద్య పరీక్షలు చేశారు .ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు గురించి వివరించి తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి అమృత్ సాగర్, హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, లావణ్య, ఆశా కార్యకర్త సావిత్రి తదితరులు పాల్గొనారు

## మంచినీటి సరఫరా పైప్ లైన్ల ఏర్పాటుకు సమీక్ష సమావేశం

**చౌటుప్పల్, జులై 30, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామ్ రెడ్డి అమృత్ 2.0 స్కీం కింద చౌటుప్పల్ పురపాలక పరిధిలో నిర్మిస్తున్న నాలుగు ట్యాంకుల నుండి రాబోవు 50 సంవత్సరాల వరకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీటి సరఫరా పైప్ లైన్ ల ఏర్పాటుకై, ఏఈఈ నితీష్ రెడ్డి, కె ఎన్ ఆర్ సి కన్సల్టెన్సీ, టి డబ్ల్యూ ఐ లతో కూలంకుషంగా చర్చించి , సూచనలను సలహాలను తీసుకుంటూ దిశా నిర్దేశం చేయడం జరిగింది.

# పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం: మంత్రి పొంగులేటి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్) నేలకొండపల్లి :** పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ౌ% గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ ప్రభుత్వ తప్పిదాల వల్ల కోట్లాది పేదలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల మందిని కొత్తగా పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించి, మూడు నెలలకు ఒకేసారి ఇచ్చామని గుర్తుచేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అనిపించగా, ఇప్పటి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తోందని చెప్పారు. పది నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ జరిపినట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమంపై దృష్టి సారించామని, ఉచిత బస్సు ప్రయాణానికి 5 వేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో



ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, మూడు విడతల్లో పేద కుటుంబాలకు ఇళ్లు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. "ప్రతి అర్హుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. పేదల ఇంటి పెద్ద కొడుకులా నేను మీతో ఉంటాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు భరోసా...

**- మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామ్ రెడ్డి**

**చౌటుప్పల్, జులై 30, (క్రైమ్ మిర్రర్):** అమ్మకు భరోసా... కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామ్ రెడ్డి బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మార్కండేయ దేవాలయం పక్కన దడిపల్లి మమత అనే గర్భిణీ ని కలిశారు. ఆమెతో ముచ్చటించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 'ఆరోగ్యం ఎలా ఉంది..? ఏం ఆహారం తీసుకుంటున్నారు..? వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయా? సమయానికి మందులు వేసుకుంటున్నారా..?' ఇలా అన్ని విషయాలపై ఆప్యాయంగా ఆరా తీసారు. ప్రభుత్వ ఆస్పత్రులపై ఉన్న అపోహలను తొలగించే ప్రయత్నం చేస్తూ, సర్కారు దవాఖానల్లో అందిస్తున్న సదుపాయాలను వారికి వివరించారు. సాధారణ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలను ఆమెకు తెలియజేశారు. ఆపరేషన్‌తో కలిగే ఆర్థిక, ఆరోగ్య నష్టం గురించి అర్థమయ్యేలా వివరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవం చేయించుకోవాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గర్భిణుల కోసం కలెక్టర్ హనుమంతరావు మార్గదర్శనంలో ఓ కొత్త కార్యక్రమం పురుడుపోసుకుందని అన్నారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఈ ఏడాది ఫిబ్రవరిలో అమ్మకు భరోసా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాలతోపాటు సాధారణ డెలివరీలు పెంచడమే లక్ష్యంగా దీనికి కలెక్టర్ హనుమంతరావు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇందుకోసం వైద్య ఆరోగ్య శాఖతోపాటు ఇతర విభాగాలను భాగస్వామ్యం చేసి.. ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎంసి కవిత, ఆర్ పి, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్వాడి టీచర్, మహిళలు పాల్గొన్నారు.



# ఈత సరదా.. శోకాంతం!

**సాగర్ ఎడమ కాలువలో గల్లంతైన యువకుడి కోసం గాలింపు**



**మిర్యాలగూడ, జూలై 30 (క్రైమ్ మిర్రర్):** ఈత సరదా ఒక కుటుంబాన్ని శోకసంద్రంలోకి నెట్టింది. మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన చౌగాని శంకర్ (38) సాగర్ ఎడమ కాలువలో గల్లంతైన ఘటన బుధవారం చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం... శంకర్ తన స్నేహితులతో కలిసి జంక్ తండ సమీపంలోని ఎడమ కాలువ వద్దకు వెళ్లాడు. ఈతకొట్టే సమయంలో శంకర్ మెట్లపై నీటి అంచున కూర్చొని ఉంటే, మిగిలిన స్నేహితులు కాలువలో ఈతకొడుతుండగా అకస్మాత్తుగా శంకర్ కాలుజారి కాలువలో పడిపోయాడు.అతనిని కాపాడేందుకు మల్లేపల్లి రాకేష్ కాలువలో దూకాడు. అయితే శంకర్ తొందరలో గట్టిగా అతన్ని పట్టుకోవడంతో ఇద్దరూ ప్రవాహంలో కొట్టుకుపోయారు. గమనించిన సమీప రైతులు వెంటనే స్పందించి రాకేష్‌ను బయటకు తీసారు. కానీ శంకర్ ఆ ప్రవాహ ఉధృతిని తట్టుకోలేక గల్లంతయ్యాడు.సమాచారం అందుకున్న మిర్యాలగూడ రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. మృతునికి భార్య జ్యోతి, పది సంవత్సరాల లోపు వయసున్న ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.ఈ ఘటనపై మాట్లాడిన ఎస్ఐ లక్ష్మయ్య ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. గల్లంతైన వ్యక్తిని కనిపెట్టేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి అని తెలిపారు.